Digital, tmedia.net.in

# టీ-మీడియా

11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

ఏపుటి : 200
సంచిక : 308
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం, జులై 31, 2026

# విమాన ఛార్జీలపై నియంత్రణేది?

**-ధరలు విపరీతంగా పెరగడానికి గల కారణాలేంటి..?**

**-లోక్‌సభలో ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నలు**



**టి మీడియా, జూలై 30,ఖమ్మం:** దేశంలో విమాన సర్వీసుల ధరల పెరుగుదల, ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదులు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తీరుతెన్నులపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం ప్రశ్నించారు. ?విమాన ఛార్జీలు విపరీతంగా పెరగడానికి గల కారణాలేంటి? అని ఆరా తీశారు. దీనికి కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

**అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా..**

మార్కెట్ డిమాండ్, సీజనాలిటీ మరియు అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ఎయిర్‌లైన్స్ స్వయంగా ఈ డైనమిక్ ధరలను నిర్ణయిస్తాయని మంత్రి స్పష్టం చేశారు. తక్కువ ఛార్జీల టికెట్లు అమ్ముడైపోయిన కొద్దీ ధరలు పెరుగుతాయని,ప్రయాణికులకు అందుబాటు ధరలు కల్పించేలా డైనమిక్ ప్రైసింగ్ ఫ్రేమ్‌వర్క్ పని చేస్తుందని తెలిపారు.

**చార్జీల పర్యవేక్షణకు డీజీసీఏ**

ఎయిర్‌లైన్స్ సంస్థలు తాము ప్రకటించిన పరిమితిని మించి అధిక ఛార్జీలు వసూలు చేయకుండా పర్యవేక్షించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 'టారిఫ్ మానిటరింగ్ యూనిట్' ఏర్పాటు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఎంపిక చేసిన 78 రూట్లలో విమాన ఛార్జీలను పరిశీలిస్తుందని పేర్కొంది.

**అధిక చార్జీలపై ఫిర్యాదుకు.. ఎయిర్ ఫేర్ గ్రీవెన్స్**

అధిక ఛార్జీలపై ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కారానికి జూలై 2025 నుంచి 'ఎయిర్‌సేవా' ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేకంగా 'ఎయిర్ ఫేర్' గ్రీవెన్స్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా జూలై–డిసెంబర్ 2025లో 394 ఫిర్యాదులు, జనవరి నుంచి జూలై 2026 వరకు 315 ఫిర్యాదులు అందగా వాటిని పరిశీలించినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**మంత్రి సమాధానమిస్తూ..**

జలశక్తి శాఖ సహాయ మంత్రి వి. సోమన్న వివరాలు అందజేశారు. ఆరంభంలో దేశవ్యాప్తంగా కేవలం 3.24 కోట్లు (16.72%) ఉన్న గ్రామీణ కుళాయి కనెక్షన్లు, జూలై 18, 2026 నాటికి 15.89 కోట్లకు (82.09%) చేరుకున్నాయని మంత్రి తెలిపారు. ?ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ కింద మొత్తం 53,98,219 గ్రామీణ కుటుంబాలకు వంద శాతం నల్లా కనెక్షన్లు అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఒక్క కుటుంబం కూడా కుళాయి కనెక్షన్‌కు దూరంగా లేదని కేంద్రం స్పష్టం చేయగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 95,53,387 కుటుంబాలకు గాను ఇప్పటివరకు 72,10,929 కనెక్షన్లు ఇచ్చామని, ఇంకా 23,42,458 కుటుంబాలకు కనెక్షన్లు అందాల్సి ఉందని వెల్లడించారు.



## పేదల ఇళ్లే.. ప్రజా పాలన మార్క్

-మంత్రి పొంగులేటి

2లో

## మున్సిపల్ కార్యాలయం ఎదుటే

# అక్రమ నిర్మాణం

**నగరంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం మెయిన్ గేటుకు ఎదురుగానే జిరాక్స్ సెంటర్ పేరుతో ఏర్పాటు చేసిన శాశ్వత బడ్డీ నిర్మాణం వివాదానికి దారితీసింది. నగరంలో అనుమతి లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు తమ కార్యాలయం ఎదురుగానే ఉన్న నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.**

**-జిరాక్స్ సెంటర్ పేరుతో శాశ్వత నిర్మాణం..**

**-నిబంధనలు అమలు చేసేది ఎవరు..?**

**టీ మీడియా జులై 30 ,ఖమ్మం:**

**జిరాక్స్ సెంటర్ పేరుతో శాశ్వత నిర్మాణం..?**

మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారానికి ఎదురుగా ఇనుప షీట్లతో శాశ్వత నిర్మాణం ఏర్పాటు చేశారు. ఇది తాత్కాలిక షెడ్ కాదని, వ్యాపార అవసరాల కోసం శాశ్వతంగా నిర్మించారని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి నిర్మాణాలకు మున్సిపల్ అనుమతి ఉందా లేదా అన్నది ప్రశ్నగా మారింది.

**కాలువను మూసివేసి నిర్మాణం చేశారా..?**

స్థానికుల ఆరోపణల ప్రకారం, సమీపంలోని ప్రైవేట్ నివాసానికి ఆనుకుని ఉన్న వర్షపు నీటి కాలువను మూసివేసి ఈ నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. ఇది నిజమైతే ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగే అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**కరెంట్, రోడ్డు వినియోగంపై సందేహాలు**

ఈ నిర్మాణానికి విద్యుత్ సరఫరా, రహదారి వినియోగం కోసం సమీప ఇంటి యజమానితో అద్దె లేదా ఇతర ఒప్పందం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారిక సమాచారం ఇంకా అందుబాటులో లేదు.



**అదే ప్రాంతంలో మెడికల్ అకాడమీపై కూడా ప్రశ్నలు**

ఇప్పటికే అదే ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఒక మెడికల్ అకాడమీ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు గతంలోనూ వినిపించాయి. ఆ అంశంపై కూడా స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంతో ప్రజల్లో అనేక సందేహాలు నెలకొన్నాయి.

**విస్తరిస్తున్న అక్రమ నిర్మాణాలు**

ఖమ్మం నగరంలో ప్రధాన రహదారులు, కాలువలు, ఫుట్‌పాత్‌లు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు సమయానికి స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రజల డిమాండ్లు**

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్మించిన నిర్మాణంపై పూర్తి విచారణ జరపాలి.

నిర్మాణానికి మున్సిపల్ అనుమతి ఉందో లేదో వెల్లడించాలి.కాలువ ఆక్రమణ జరిగి ఉంటే వెంటనే తొలగించాలి.నగరంలోని అన్ని అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**అధికారుల స్పందన**

ఈ అంశాలపై సంబంధిత మున్సిపల్ అధికారులు, నిర్మాణ యజమానుల అధికారిక స్పందన ఇంకా అందుబాటులో లేదు. వారి వివరణ వచ్చిన వెంటనే ప్రచురించడానికి టి మీడియా (తెలుగు డిజిటల్) సిద్ధంగా ఉంది.

# ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

**- పాపికొండల విహారయాత్రకు బ్రేక్**

**టీ మీడియా,జులై30,భద్రాచలం :** ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. నది ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో పాపికొండల విహార యాత్ర తాత్కాలికంగా నిలిపివేయాలని అధికారులు నిర్ణయించారు. రే విహారయాత్ర నిలిపివేయాలని బోటు యజమానులను అధికారులు ఆదేశించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా నదిలో బోటుపై విహారం నిషేధం విధించినట్లు తెలిపారు.వరద తగ్గే వరకు దేవీపట్నం వద్దే టూరిజం బోటు నిలిచిపోనున్నాయి. నదీ ప్రవాహం తగ్గాకే పాపికొండలు విహార యాత్ర పునరుద్దరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. పాపికొండల విహారయాత్రను పునరుద్ధరించిన 26 రోజుల తరువాత మళ్లీ గోదావరిలో వరద ఉద్ధృతి పెరగడంతో అధికారులు విహారయాత్రను నిలిపివేశారు.

**రమణీయమైన ప్రకృతి దృశ్యాలు**

పాపికొండలు పేరు వినగానే కళ్ల ముందు రమణీయమైన ప్రకృతి దృశ్యాలు కనిపిస్తాయి. ఒకవైపు ఆకాశాన్ని తాకే ఎత్తయిన కొండలు. కింద పరవళ్లు తొక్కే గోదావరి ప్రవాహం. ఆ గోదారిపై లాంచీలో సాగే అద్భుతమైన ప్రయాణం. ఈ మధురానుభూతిని ఆస్వాదించడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. అయితే ప్రకృతి ఒడిలో ప్రయాణం రమణీయమే అయినప్పటికీ కొంత సాహసమనే చెప్పాలి. దాన్ని దాటి గోదావరిలో బోటు షికారుకు వెళ్తే మనసు ఉరకలెత్తాల్సిందే. గత నెల 14న పోశమ్మగండి

3లో





## అర్ధరాత్రి స్పందించిన ఎమ్మెల్యే జారే

**- నిమ్స్ చికిత్సకు రూ.5 లక్షల ఎల్ఓసీ మంజూరు**

**టీ మీడియా, జులై 30,అశ్వారావుపేట:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ చంద్రుగొండ మండలం, జూలై 30: ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన దేవుళ్ల స్వరూప (భర్త: వెంకన్న) వెన్నెముకకు సంబంధించిన తీవ్రమైన ఆరోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.చికిత్సకు భారీగా ఖర్చు అవుతుందని తెలిసిన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అర్ధరాత్రి సమయంలో కూడా వెంటనే స్పందించి, ఎలాంటి ఆలస్యం లేకుండా రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ (హ్వవతీ శీట జతీవసట్) మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో బాధిత కుటుంబానికి ఆర్థికంగా ఎంతో ఊరట లభించింది.ఈ సందర్భంగా బాధితురాలు దేవుళ్ల స్వరూపతో పాటు ఆమె కుటుంబ సభ్యులు, గానుగపాడు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, అత్యవసర పరిస్థితుల్లో కూడా వెంటనే స్పందించే ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే సేవలను వారు కొనియాడారు.ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో రాజీ పడకుండా అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ఎల్ఓసీల ద్వారా వైద్య సహాయం అందించడం ఎంతో గొప్ప సేవ అని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో బీఎల్‌పి మండల కోఆర్డినేటర్ మేడరాజుల దిలీప్, గానుగపాడు గ్రామ సర్పంచ్ కుంజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాషిపంగు వెంకన్న. కి డాక్టరేట్

**టీ మీడియా, జులై 30, కూసుమంచి:**పట్టుదలతో కష్టిస్తే ఫలితం ( విజయం ) ఖచ్చితంగా లభిస్తుందనేందుకు నిదర్శనం.

ఖమ్మం జిల్లా కూసుమంచి లోని నాయకన్ గూడెం మహాత్మా జ్యోతిబా పూలె బిసి గురుకుల పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న .బాషిపంగు వెంకన్న కి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. డాక్టర్ .దాశరథుల నర్సయ్య పర్యవేక్షణ లో " తెలంగాణ కథా సాహిత్యం- ప్రాదేశిక వ్యక్తీకరణ" అంశం పై ఆయన కి డాక్టరేట్ (పి.హెచ్.డి) ప్రధానం చేశారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామం లోని బాషిపంగు గుర్వయ్య - సుగుణ దంపతుల తృతీయ సంతానమైన డా.వెంకన్న మాట్లాడుతూ తన తల్లిదండ్రుల అవిరామ శ్రమ, గురువు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీశ్రీ, కూసుమంచి పాఠశాల ప్రిన్సిపాల్ పి. మల్లయ్య , కృషి మరువలేనిదని తెలియజేయడం జరిగినది. బాల్యం నుంచి కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదురీదుతూ ,పట్టుదలతో కూడిన గమ్యపు ప్రయాణం లో డాక్టరేట్ ను శోధించి,సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు ప్రిన్సిపాల్ మల్లయ్య, యు హెచ్. ఏ టీ పీ ప్రేమలత , ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గంజాయి పట్టివేత



**టీ.మీడియం,.జూలై 30,చింతూరు:** చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పక్కా సమాచారంతో మధ్యాహ్నం మూడు గంటలకి చింతూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా రాజస్థాన్ కి చెందిన ఇద్దరు వ్యక్తుల నుండి 6 కేజీల పట్టుకున్నారు.గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు ఆధార్ కార్డు జిరాక్స్ లు కాపీలు సీజ్ చేశారు.రాజస్థాన్ కి చెందిన రాహుల్ సైన్, జై సింగల్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు . ఈ తనిఖీల్లో చింతూరు ఎస్సై ఎం సంతోష్ కుమార్ మోతుగూడెం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్,అన్వేష్, విఆర్ఓ, వీఆర్ఏ, చింతూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి విలువ సుమారు మూడు లక్షల ఉంటుందని ఎస్సై తెలిపారు.

# పేదల ఇళ్లే.. ప్రజా పాలన మార్క్

**-మంత్రి పొంగులేటి**

**టి మీడియా, జూలై 30, చంద్రుగొండ ?:** ప్రజల ఇంటి గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేరవేసి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే తమ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో రూ.1.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపనలు చేశారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి మంగయ్యబంజార, పొకలగూడెం, రావికంపాడు గ్రామాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించారు.

**పూరి గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దుతాం**

పొకలగూడెం వేదికగా జరిగిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక్క పేద కుటుంబం కూడా పూరి గుడిసెలో నివసించకూడదనే ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో మొత్తం 7 లక్షల ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని చేపట్టామని, ఒక్క రాజధాని హైదరాబాద్‌లోనే ప్రత్యేకంగా లక్ష ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.8.21 లక్షల కోట్ల అప్పుల భారం నెత్తిపై పెట్టినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ఏకంగా 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఇటీవలే మరో 16 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు భరోసా కల్పించామన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించామన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, అర్హులకు కొత్త రేషన్ కార్డులతో పాటు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తూ పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వివరించారు.



**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

మండలంలోని మంగయ్యబంజార గ్రామంలో రూ.45 లక్షలతో చేపట్టే గ్రావెల్ రోడ్డు, కల్వర్టు, సీసీ రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి కొత్తగా 24 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పొకలగూడెంలో రూ.60 లక్షల వ్యయంతో నాలుగు అంతర్గత సీసీ రోడ్ల పనులను ప్రారంభించి, ఈ గ్రామానికి ఇప్పటికే 77 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. రావికంపాడులో రూ.20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు భూమిపూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మిగిలిన అంతర్గత రహదారులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, డీపీఓ అనూష, గృహనిర్మాణ శాఖ పీడీతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదరాలి కుటుంబానికి అండగా సర్పంచ్ ప్రవీణ్

**అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం**

**క్వింటా బియ్యం అందించిన**

**ఎస్.ఎన్. నాయక్**

**టీ మీడియా,జులై30,సింగరేణి(కారేపల్లి):** పేద కుటుంబానికి కష్టసమయంలో అండగా నిలుస్తూ అప్పాయిగూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ తన మానవత్వాన్ని చాటుకున్నారు.గ్రామపంచాయతీ పరిధిలోని తులిశ్యాతండాకు చెందిన గుగులోత్ బుజ్జి అనారోగ్యంతో గురువారం మృతి చెందగా,విషయం తెలుసుకున్న సర్పంచ్ దండు ప్రవీణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వ్యక్తిగతంగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందించేందుకు ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు జర్పుల శాలి,గ్రామ పెద్దలు,స్థానికులు పాల్గొని మృతురాలికి నివాళు లర్పించారు.సర్పంచ్ ప్రవీణ్,ఎస్.ఎన్.నాయక్ చేసిన సహాయాన్ని గ్రామస్థులు అభినందించారు.

## బాబు కుటుంబానికి రామ్‌రెడ్డి గోపాల్ రెడ్డి పరామర్శ

**టీ మీడియా జులై 30 కామేపల్లి :** కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన కొమకంచి బాబు అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్ రెడ్డి పరామర్శించారు.బాబు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అశ్రునివాళులర్పించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో లింగాల సర్పంచ్ ఇట్ట శ్రీను, మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ గింజల నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యమయ్య, ఉపాధ్యక్షులు గోపి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బౌసింగ్ తదితర స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**టీ మీడియా,జూలై 30దమ్మపేట :**అల్ప పీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దమ్మపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ కలెక్టర్ డ తాసీల్దార్ మద్దినేని మురళి సూచించారు. చెరువులు, వాగుల ప్రవాహం ఉన్న ప్రదేశాలకు అలాగే చేపల వేటకు వెళ్లకూడదన్నారు. గ్రామంలోకి ఎటువంటి వరద నీరు వచ్చినా సమాచారం ఇవ్వాలన్నారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పరిస్థితి సద్దుమనిగే వరకు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను ఆయన కోరారు.

## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

నుంచి గోదావరిలో విహారయాత్రకు బయలుదేరిన ఓ పర్యాటక బోటు సాంకేతిక లోపంతో నిలిచిపోయింది.

**పర్యాటకుల భద్రత కోసం**

పోలవరం జిల్లాలో పాపికొండల విహారయాత్రకు వచ్చే పర్యాటకుల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గోదావరి నదిలో పాపికొండలు పర్యటనకు వెళ్లే పర్యాటక బోట్లను విస్తృతంగా తనిఖీలు చేయిస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నదిలో తిరిగే బోట్ల భద్రతా ప్రమాణాలను స్థానిక అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో పలు ఘటనలు జరిగిన దృష్ట్యా అప్రమత్తమైన అధికారులు, భద్రతపై అత్యంత ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలకు ఉపక్రమించారు.చుట్టూ ఎత్తైన పచ్చని కొండలు: గలగలాపారే గోదారమ్మ, చుట్టూ ఎత్తైన పచ్చని కొండలు, పక్షుల కిలకిలా రావాలు, అల్లంత దూరంలో కనిపించే చిన్న చిన్న గూడేలు, గుడిసెలు కాంక్రీట్ జంగల్?కు దూరంగా ప్రకృతి ఒడిలో ప్రయాణం అనగానే గుర్తొచ్చేది పాపికొండల టూర్ మీరు వెళ్దామనుకుంటున్నారా? అయితే కొన్ని రోజులు ఆగాల్సిందే. ప్రశాంత వాతావరణంలో ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులకు ఈ ప్రదేశం ఓ ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని పాపికొండల అందాలను చూసిన పర్యాటకులు చెప్తుంటారు.



## ప్రీ-ప్రైమరీ పోస్టుల నియామకాలపై విచారణ

**- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**టి మీడియా, జూలై 30,ఖమ్మం** :కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.ను గురువారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. ఇటీవల జిల్లాలో నిర్వహించిన ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామక ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, బాధిత అభ్యర్థులతో కలిసి వారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. ఈ నియామకాలలో అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. మొత్తం నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన అభ్యర్థులకే ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

బాధిత అభ్యర్థులకు ధైర్యం చెప్తూ.. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే ఈ అక్రమాలపై హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని సండ్ర వెంకట వీరయ్య భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ౚ నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, నాయకులు బిచ్చాల తిరుమలరావు, బత్తుల మురళి, మరియు తదితర నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.




## ఉమెన్ షెల్టర్ హోమ్

## 'స్త్రీ శక్తి సదన్' ప్రారంభం

**-కౌన్సెలింగ్ సెంటర్ కూడా ఏర్పాటు**

**టి మీడియా, జూలై 30, సత్తుపల్లి :**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మసీద్ రోడ్లో ఉమెన్ షెల్టర్ హోమ్ 'స్త్రీ శక్తి సదన్' గ్రామ వికాస్ వసతి గృహ భవనాన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ వసతి గృ హంలో ఒంటరి మహిళలు, జీవించడానికి ఎలాంటి ఆధారం లేని వారు, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు, దివ్యాంగులు మరియు ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న మహిళలకు ఆశ్రయం కల్పించేలా ఉమెన్ షెల్టర్ హోమ్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా భార్యాభర్తల మధ్య విభేదాలు ఉన్నట్లయితే వారికి కౌన్సెలింగ్ అందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్ను కూడా ఇందులో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి. ఐటీడీఏ పిఓ

**టీ.మీడియా,జూలై 30,చింతూరు:**గోదావరి వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐపిడిఏపిఓ శుభం నొక్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదితో పాటు దాని ఉపనదులలో భారీగా వరద నీరు ప్రవహిస్తోందన్నారు . దీనివల్ల గోదావరి నదిలో నీటి మట్టం నిరంతరం పెరిగే అవకాశం ఉంది. తాజా వరద అంచనాల ప్రకారం, భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం రేపు (31 జూలై) ఉదయం మొదటి హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని,అనంతరం (1 ఆగస్టు) రెండవ హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేయబడిందన్నారు . ఈ నేపథ్యంలో గోదావరి, శబరి నదుల పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు.గోదావరి, శబరి నదుల ఒడ్డున ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . వరదల సమయంలో అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల నుంచి బయటకు రావద్దు. వరద నీటితో మునిగిపోయిన రహదారులు, వంతెనలు, కల్వర్టులు, వాగులు ఇతర జలమార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు .జిల్లా పరిపాలన, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని . అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులకు పూర్తిగా సహకరించాలని తెలిపారు .ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే వెంటనే సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్ లేదా సంబంధిత మండల తహసీల్దార్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలన్నారు .

**కంట్రోల్ రూమ్ సంప్రదింపు నంబర్లు**

1. సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్ 9490026397, 81217292282. కూనవరం కంట్రోల్ రూమ్96528147122. వి.ఆర్. పురం కంట్రోల్ రూమ్78939 46773. చింతూరు కంట్రోల్ రూమ్94925276952. ఏటపాక కంట్రోల్ రూమ్8332085268 ఫోన్ చేయాలనీ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పుకార్లను నమ్మవద్దని, అధికారికంగా జిల్లా పరిపాలన విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే విశ్వసించి, అధికారులు జారీ చేసే సూచనలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని పి ఓ విజ్ఞప్తి చేశారు.




## తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసిన నాయకులు

**టీ మీడియా ,జూలై 30, కామేపల్లి:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డిని కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఎదురవుతున్న పలు స్థానిక ప్రజా సమస్యలను, మౌలిక వసతుల కల్పనను ఇన్‌చార్జ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలు, ఆ పథకాలను అర్హులైన ప్రజలందరికీ వేగంగా చేరవేసేలా సహకరించాలని ఆయనను విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఎల్లప్పుడూ ముందుంటారని హామీ ఇచ్చారు. సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని వారికి తెలిపారు.



ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామ నాయకులు సుందరం, సుమన్, రాయల లక్ష్మయ్య, చిన్న, కోటయ్య, తిరుపయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ రగడ

- **సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు నిరసన**

**టీ మీడియా ,జూలై 30, ఖమ్మం**

ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ కి కనీస సమాచారం ఇవ్వకుండా ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం చేయడంపై సీపీఐ(ఎం) గ్రామ శాఖ, గిరిజన సంఘం ఖమ్మం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కాచిరాజుగూడెం గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందు నేలపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు పొన్నం వెంకటరమణ మాట్లాడుతూ గిరిజన సర్పంచ్ అని కావాలనే ప్రోటోకాల్ పాటించకుండా అవమానించారని,



స్థానిక తహసీల్దార్, గ్రామ జీపీఓలు అధికార పార్టీ వారికే కొమ్ము కాస్తూ వారి అడుగులకు మడుగులొత్తుతున్నారని, ప్రజాస్వామ్య విరుద్ధంగా చర్యలకు పాల్పడుతున్న అధికారులపై ఉన్నతాధికారులు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శికి నిరసన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలోత్ హరి, రెండవ వార్డు సభ్యులు పొన్నం మురళి, ఐదవ వార్డు సభ్యులు ధర్మపురి నాగబ్రహ్మచారి, పార్టీ నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, మేడెబోయిన రామనాదం, అద్దంకి ఉపేందర్ రావు, జిల్లె